ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 7, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం

## పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

### – రామగుండం కమీషన్ రేట్ లో ప్రత్యేక డ్రగ్ కంట్రోల్ బృందాల ఏర్పాటు

పెద్దపల్లి ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి; రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యమని సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు..






# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను.. పకడ్బందీగా నిర్వహించాలి

### – రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

కరీంనగర్ బ్యూరో, జూన్ 7( ప్రజాజ్యోతి ) రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే

# ప్రయాణికుల భద్రతే లక్ష్యం

### – బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ ప్రారంభం
### – పోలీస్ కమిషనర్ గౌస్ ఆల



# ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలి



– విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై విస్తృత అవగాహన కల్పించాలి

– పండుగ వాతావరణంలో పాఠశాలలను పునః ప్రారంభించాలి



కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కలెక్టర్ చిత్ర మిశ్రా

# శివాజీ జీవితం, యువతకు స్ఫూర్తి,



## సన్నవడ్ల సాగుతో రైతులకు ఆర్థిక పురోభివృద్ధి: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్



**వేములవాడ,జూన్,6:ప్రజాజ్యోతి** సన్నవడ్ల సాగుతో రైతులు సంపన్నులవుతారని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లు అన్నారు. స్టడీ టూర్ లో భాగంగా కర్ణాటక రాష్ట్రం హుబ్లీ నియోజకవర్గంలో ఉన్న మార్కెట్ యార్డును విస్తీర్ణన 430 ఎకరాల విస్తీర్ణ గల మార్కెట్ యార్డును శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, రైతులు సందర్శించారు. సందర్శనలో భాగంగా మార్కెట్ యార్డ్ ను పరిశీలించి, అక్కడి రైతులతో, అధికారులతో మాట్లాడి ఇక్కడ పండించే పంటలు సోయాబీన్, ఉల్లిగడ్డ, ఆలుగడ్డ ఆల్ వెరైటీ వెజిటేబుల్స్ వంటి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రజా పాలనతో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, ముఖ్యంగా రైతులను సంపన్నులను చేయడంలో భాగంగా మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న సన్నవడ్ల సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సన్నాలు పండించిన రైతులకు బోనస్ సైతం చెల్లిస్తున్నట్లు తెలిపారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకువెళ్తుందని, ఆదేశాల మేరకు వచ్చిన కర్ణాటక స్టడి టూర్ లో భాగంగా ఇక్కడి పంటలు, కొనుగోలు వివరాలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని రాబోయే రోజుల్లో వేములవాడ నియోజకవర్గంలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని, తాము పరిశీలించిన అంశాలను తమ ప్రాంతంలోని రైతులకు క్షుణ్ణంగా వివరించి వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో సన్నవడ్ల సాగు చేసేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్శనలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కత్తి కనకయ్య, పాలకుర్తి పర్శరాములు, ఖమ్మం గణేష్, మానుపాటి పర్శరాములు, చెరుకు శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరగాయల కొమురయ్య, పిల్లి కనకయ్య, వకలాభరణం శ్రీనివాస్, రంగు వెంకటేష్ గౌడ్, వంగ పరశురాం, కదిరే రాజకుమార్, వేముల సతీష్, పందుగ ప్రదీప్, రోమాల ప్రవీణ్, శంకర్, రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



**ఇల్లందకుంట, జూన్ 6(ప్రజాజ్యోతి):** మండ లంలోని టేకుర్తి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని వి. వేదశ్రీ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎం ఎంఎస్)కు ఎంపి కైంది. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ డి. అయిలయ్య తెలిపారు. గత ఏడాది నవం బర్‌లో నిర్వహించిన ఎన్ఎం ఎంఎస్ పరీక్షలో వేదశ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె పేరు చోటు చేసుకుందని తెలిపారు. దీంతో వేదశ్రీకి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం రూ. 12 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందనుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజల అవసరాలే మా ప్రాధాన్యం

**– గ్రామాభివృద్ధే మా లక్ష్యం**

**– సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్**



**కోనరావుపేట.జూన్.6(ప్రజాజ్యోతి)** ప్రజల అవసరాలే మా ప్రాధాన్యం గ్రామాభివృద్ధే మా లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ తెలిపారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నీ 7 వ వార్డులో ని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తడంతో గ్రహించిన గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కరించే దిశగా బోరు మోటారు బిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ పాలకవర్గం ముందడుగు వేస్తుందని తెలిపారు. దీంతో వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా అందుబాటులోకి తీసుకువచ్చి సమస్యను వెంటనే గుర్తించి పరిష్కరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు రేగుల పద్మ పరిశరములు, చిద్రవేణి నరేష్, జాగిరి ఆనందం,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ మనోజ్,

## మహిళా భద్రత, భరోసా పై అవగాహన



**చొప్పదండి, జూన్ 6 (ప్రజాజ్యోతి):** చొప్పదండి ఎంపిడివో కార్యాలయంలో శనివారం మహిళా భద్రత ,మానవ అక్రమ రవాణా, భరోసా కేంద్రాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ భరోసా కేంద్రాలు వాటి నిర్వహణపై వివరించారు. బాల కార్మికులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా జరిగే పద్ధతులు, అరికట్టే విధానం గురించి తెలియజేశారు. బాల్యవివాహాలు ,బాల కార్మికులు, మానవ అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు, మహిళా సమాఖ్య సభ్యులు, ఏఎన్ఎంలు ,ఆశ వర్కర్లు, ఆటో డ్రైవర్లు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి లో వ్యవసాయ శాఖ అధికారులకు సత్కారం



**తంగళ్ళపల్లి జూన్ 6 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల రైతు వేదికలో బదిలీపై వెళ్తున్న ఏఈఓ కర్ణాకర్‌కు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఈఓ గంగా కు సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, రైతులు, గ్రామస్తులు ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ గత ఎనిమిదేళ్లుగా రైతులకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచి సేవలందించారని కొనియాడగా, శ్రీమతి గంగా కూడా అదే స్థాయిలో రైతులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు రైతు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**– పద్మానగర్ గ్రామ సర్పంచ్ మోర నిర్మల ఆధ్వర్యంలో**




**తంగళ్ళపల్లి జూన్ 6 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మోర నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ మోర నిర్మల మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,మౌలిక వసతుల మెరుగుదల,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమేష్ తో పాటు మండల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి



**తంగళ్ళపల్లి జూన్ 6 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలంలోని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిన సందర్భంగా శనివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు,కొనుగోలు కేంద్రాల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు,రవాణా ప్రక్రియలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించడంలో లారీ యజమానులు,డ్రైవర్లు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన ఫలితం అందేలా కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బండి దేవదాస్,తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి జలగం ప్రవీణ్,నేరెళ్ల నరసింహం గౌడ్ తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### పద్మా నగర్ గ్రామ సర్పంచ్ మోర నిర్మల ఆధ్వర్యంలో




**తంగళ్ళపల్లి జూన్ 6 (ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మోర నిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ మోర నిర్మల మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,మౌలిక వసతుల మెరుగుదల,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ తో పాటు మండల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డును సత్కరించిన సీపీ



**కరీంనగర్ క్రైం, జూన్ 06, ప్రజాజ్యోతి:** పోలీసు శాఖలో 35 సంవత్సరాల పాటు నిస్వార్ధ సేవలందించిన హోంగార్డు నాయిని రాజేందర్ పదవీ విరమణ సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై రాజేందర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ నాయిని రాజేందర్ తన సుదీర్ఘ సేవా కాలంలో అంకితభావం,క్రమశిక్షణతో విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర ఎంతో కీలకమని క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు అమూల్యమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం రాజేందర్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రవ ంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబ ుల్ రవి,ఇతర పోలీసు అధికారులు, హోంగార్డులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్




**వేములవాడ,జూన్,6:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్ లో శనివారం ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్ర మంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో శిక్షణ పూర్తి చేసుకుని తదుపరి స్థాయికి అర్హత సాధించిన 80 మంది విద్యార్థులకు బెల్ట్స్ ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కరాటే వంటి మా ర్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్య సాహసాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషి స్తాయన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదు వుతో పాటు శారీరక దృఢత్వం, స్వీయ రక్షణ నైపుణ్యా లను కూడా అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవధూత రజినీకాంత్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, కరాటే శిక్షకులు లోలోపు రాజు, దండుగుల శంకర్, పి. భాస్కర్, బి. శ్యామ్ కుమార్ విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతే లక్ష్యం

### – బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ ప్రారంభం
### – పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం, జూన్ 06, ప్రజాజ్యోతి:** ప్రయాణికుల భద్రతే పోలీసుల లక్ష్యమని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు,శనివారం కరీంనగర్ బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్‌పోస్ట్ బూత్‌ను సీపీ గౌస్ ఆలం,ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన బస్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలను పర్యవేక్షించి,వేగంగా స్పందించేందుకు ఈ ఔట్‌పోస్ట్ బూత్ ఉపయోగపడుతుందని అన్నారు. ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎండలను లెక్కచేయకుండా రహదారులపై విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్‌ను సీపీ పంపిణీ చేశారు. తీవ్ర ఎండల నుంచి కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు సిబ్బంది ఆరోగ్య సంరక్షణ కూడా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్,అంజయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్లు,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## వెంకటంపల్లి గ్రామం డిజిటలైజేషన్ దిశగా కీలక అడుగు

**– గ్రామవెబ్‌సైట్‌నుఆవిష్కరించిన అధికారులు ప్రజలకు అన్ని సేవలు ఒకే వేదికపై**



**వేములవాడ,జూన్,6:ప్రజాజ్యోతి** వేములవాడ రూరల్ మండలంలోని వెంకటంపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం గ్రామాన్ని పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ ఆవునూరి లక్ష్మి–చిన్న నర్సయ్య, గ్రామ పాలకవర్గం ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్నారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు వేగవంతమైన సేవల అం దుబాటు లక్ష్యంగా వెంకటంపల్లి గ్రామానికి ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఎన్నికల సమయంలో గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సర్పంచ్ ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం విశేషం. గ్రామ వెబ్‌సైట్‌లో గ్రామ చరిత్ర, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ ప్రజలకు అవసరమైన సేవలు, యువతకు ఉపాధి మరియు విద్యా అవకాశాలకు సంబంధించిన సమాచారం, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల తాజా పథకాల వివరాలను పొందుపరిచారు. దీంతో గ్రామ ప్రజలు అవసరమైన సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం కల్పించబడింది. ఈ కార్యక్రమానికి వేములవాడ రూరల్ ఎంపీడీవో కె. శ్రీనివాస్, ఎమ్మార్వో అబూబకర్, ఎస్సై వెంకట్ రాజం , ఐసీడీఎస్ సూపర్వైజర్ సరిత, వ్యవసా య శాఖ ఏవో వినీతారెడ్డి, మండల ఎంఈఓ కిషన్, ఉపసర్పంచ్ వెలిచాల మల్లేశం, గ్రామ వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆవునూరి వెంకటేష్, మండల ఆర్ఐ బాలు, మండల ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కనకరాజు, విద్యుత్ శాఖ లైన్‌మెన్‌లు, హెల్పర్లు, మహిళా సంఘాల నాయకులు, సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**గంభీరావుపేట జూన్ 6 (ప్రజా జ్యోతి);** గంభిరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం 2026న ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. విజయలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ, ప్రస్తుతం మన భూమిపై నివసిస్తున్న వివిధ జీవరాసులు అంతరించిపోవడం,మరియు కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడం వల్ల జీవరాశులపై ప్రభావము పడి బయోడైవర్సిటీ దెబ్బతింటుందని తెలియజేశారు. కావున భూమండలంపై ఉన్న జీవకోటిని రక్షించడం ప్రతి ఒక్కపౌరుడు బాధ్యతగా తీసుకొని, మొక్కలు నాటి, సస్యశ్యామలం చేయాలని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను కళాశాల ప్రాంగణంలో ఉపయోగించకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని బోటనీ,ఎకో క్లబ్ కన్వీనర్ సూచరణ్,మరియు ఎన్ఎస్–ఎస్ పి.ఓ. పాక ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. ప్రభాకర్ మరియు అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఐ రంజిత్‌రావును కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సుల్తానాబాద్, జూన్ 6 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజలకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసుల పాత్ర తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న పోలీసు శాఖ పనితీరు అభినందనీయమని చిలుక సతీష్ పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని సీఐ రంజిత్‌రావు తెలిపారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు సైతం పోలీసు శాఖకు సహకరించి సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లిపూర్



సర్పంచ్ సాయి కిరణ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు మండల రమేష్, ఎలిగేటి సదానందం, సంతోష్, రంజిత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సీఐ రంజిత్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# పత్తిపాక ప్రధానోపాధ్యాయుడు మల్లన్నకు రాష్ట్రస్థాయి ప్రశంసా పత్రం



**ధర్మారం, జూన్6(ప్రజాజ్యోతి న్యూస్):** గత విద్యా సంవత్సంలో 90 శాతానికి పైగా హాజరు నమోదు చేసి,విధి నిర్వహణలో అత్యుత్తమ క్రమశిక్షణ, నిబద్ధతను ప్రదర్శిం చినందుకు ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న రాష్ట్ర స్థాయి ప్రశంసా పత్రానికి ఎంపిక య్యారు. రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు మరియు సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఈ. నవీన్ నికోలస్,ఐఏఎస్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు నూతి మల్లన్నకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఇదే పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని చెక్కపల్లి హాసిని కూడా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ ఆదర్శంగా నిలిచినందుకు ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ప్రశంసా పత్రంలో ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న అసాధారణ క్రమశిక్షణ, పట్టుదలతో ప్రతి పని దినం విధులకు హాజరవుతూ విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే పాఠశాల సమాజంలో క్రమశిక్షణ, నిరంతరాయత, నైపుణ్యాభివృద్ధి సంస్కృతిని పెంపొందిం చడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ, విద్యాశాఖ నుంచి లభించిన ఈ గుర్తింపు తమలో మరింత బాధ్యత, ఉత్సాహాన్ని నింపిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తమ సేవలను గుర్తించి ప్రోత్సహించిన మండల విద్యాధికారి ప్రభాకర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ఎం. షేక్,జిల్లా విద్యాశాఖాధికారిణి శారద, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డా. నవీన్ నికోలస్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ యువజన సంఘానికి నిధులు మంజూరు.

**కొనరావుపేట, జూన్.6(ప్రజా జ్యోతి)** కోనరావు పేట మండలం పల్లిమక్త గ్రామంలో ఎస్సీ యువజన సంఘం నిర్మాణానికి ఈఈ పి ఆర్ కొరకు రెండు లక్షల రూపాయల నిధుల మంజూరు పత్రం శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో యువజన నాయకులకు అందజేశారు. నిధులు మంజూరుకై కృషిచేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. నూతన గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని. అలాగే మహిళా సంఘ భవనానికి ఐదు లక్షలు రూపాయలు నిధులు మంజూరు కై కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్,



ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, ఎ ఎం సి డైరెక్టర్ లు నాయిని ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిద్రవేణి ప్రభాకర్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బొడ్డు నర్సయ్య, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు



**ధర్మారం, జూన్ 6(ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమ్మ కొరకు ఒక మొక్క నాటడం పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షులు తిగుళ్ల సతీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పులు,అటవీ సంపద క్షీణత వంటి సమస్యలకు మొక్కల పెంపకం మంచి పరిష్కారమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే విస్తృతంగా హరితహారం కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాడ్వాయి శ్రీనివాస్ రెడ్డి, దేవి కొమురేష్, నాడె మల్లేశం,మల్యాల వెంకటేశం,సబ్బు రాజశేఖర్, మేడి రాజలింగు,రాజేశ్వర్ రెడ్డి, బండారి మొగిలి, గుమ్మడి విజయ్, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలు ఘనంగా



**బోయినిపల్లి, జూన్ 6 (ప్రజా జ్యోతి )** బోయినిపల్లి మండలం బి ఆర్ ఎస్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్రావు జన్మదినం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి తదనంతరం గుడి ఆవరణలో మొక్క నాటిన జోగినిపల్లి రవీందర్ రావు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోనీ శ్రీపురం కాలనీలోని ఇంటి ఆవరణలో తన జన్మదినం పురస్కరించుకొని ఆలయ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మరియు మండల స్థానిక నాయకులతో కలసి మొక్క నాటిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, ప్రధాన కార్యదర్శి కొనుకటి నాగయ్య గుంటి శంకర్, అనుముల భాస్కర్ మెడుదుల మల్లేశం, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి చిందం రమేష్ ,అక్కెనపల్లి కర్ణాకర్ , ముద్దం రవి, కమల్ గౌడ్, కడుదుల తిరుపతి, ఉమ్మ రెడ్డి అనిల్, అనుముల దేవయ్య, పెంతల బాల్రెడ్డి, బోయినీ రాజు, కన్నం సాగర్, నల్లగొండ అనిల్, కట్ట లింగయ్య, ముందు కమలాకర్, తుంటి మధుకర్, పొన్నం తిరుపతి, వినీష్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన సిఐ రంజిత్ రావు కు ఘన సన్మానం.

– సోషల్ మీడియా మండల అధ్యక్షుడు. బొడ్డుపల్లి సాయి కిరణ్



కాల్వ శ్రీరాంపూర్. జూన్ 6. ప్రజా జ్యోతి. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్ గ్రామానికి చెందిన. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడుబొడ్డుపల్లి సాయి కిరణ్. నూతనంగా సుల్తానాబాద్ సిఐ గా వచ్చిన రంజిత్ రావు ను. శనివారం రోజున సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకం గాకలిసి శాలువాలతో ఘనం గా సత్కరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి నాలుగు రోజుల జైలు శిక్ష

**పెద్దపల్లి, జూన్ 6 (ప్రజా ప్రతినిధి):** మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడిన 19 మందిని శనివారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. కేసులను విచారించిన ఎన్. మంజుల మద్యం మత్తులో వాహనం నడిపిన బుద్దుల మధుకర్ (27), రాసులపల్లి, ఆదిలాబాద్‌కు నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. అదేవిధంగా మిగిలిన 18 మందికి కలిపి రూ. 19,500 జరిమానా విధించినట్లు పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు పెరుకపల్లి విద్యార్థుల ఎంపిక




ధర్మారం, జూన్6 (ప్రజాజ్యోతి న్యూస్) :జాతీయ ఆదాయ-- ప్రతిభా ఆధారిత ఉపకార వేతన పథకం (ఎన్ఎంఎంఎస్) స్కాలర్ షిప్‌కు ధర్మారం మండలం పెరుకపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అజ్మీర ఘనసాయినాయక్, లావుడియా శశాంక్ నాయక్‌లు ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబర్చి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తి చేసే వరకు ప్రతి సంవత్సరం రూ. 12,000 చొప్పున ఉపకార వేతనం అందజేయబడుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఘనసాయినాయక్, శశాంక్ నాయక్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణ, ఉపసర్పంచ్ మొట్టె తిరుపతి, ఏపీసీ చైర్మన్ ఇటికాల భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## – రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు



**కరీంనగర్ బ్యూరో, జూన్ 7( ప్రజాజ్యోతి )** రాష్ట్రంలో నీట్–2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్–2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్–2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున



ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నర్సింగారావు డిఎం రజనీకాంత్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ లో ఉపాధి హామీ కూలీల వద్ద గ్రామసభ

## – హాజరైన వివిధ శాఖ అధికారులు

**సుల్తానాబాద్, జూన్ 6: (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రగతి కార్యాచరణలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శనివారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ చెరువు సమీపంలో జరిగిన ఈ సమావేశానికి ఉపాధి హామీ కూలీలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామసభలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణను చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల పెంపు, పారిశుద్ధ్య మెరుగుదల, వ్యవసాయాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రపరిచే పనులు, మొక్కల పెంపకం, మట్టి సంరక్షణ పనులు చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు సహజ వనరుల పరిరక్షణకు కూడా ఈ పనులు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ అవకాశాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటల సాగులో



తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూసార పరిరక్షణ, పంటల మార్పిడి, నాణ్యమైన విత్తనాల వినియోగం, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, నీటి వినియోగంలో మెలకువలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రైతులు ప్రభుత్వ శాఖల సూచనలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామస్తుల అభిప్రాయాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, డ్రైనేజీ తదితర సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్, గ్రామ కార్యదర్శి మంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, రైతులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ

## – విద్యార్థిని హర్షిణికి సర్పంచ్ మహేష్ సన్మానం



ధర్మారం,జూన్ 6(ప్రజాజ్యోతి న్యూస్): ధర్మారం మండలం కమ్మరిఖాన్‌పేట గ్రామపంచాయతీలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి గ్రామస్థులకు వివరించారు. పంచాయతీ కార్యదర్శి, క్షేత్రస్థాయి అధికారులు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు,ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే రానున్న వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గ్రామ పారిశుధ్య నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త,శానిటరీ చెత్త,ప్రత్యేక చెత్త వేర్వేరుగా సేకరించి నిర్వహించాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామంలో నీటి సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై కూడా చర్చించారు. అనంతరం గ్రామానికి చెందిన విద్యార్థిని బొర్రా హర్షిణి పదో తరగతి పరీక్షల్లో 583 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆమెను శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలకు అందించే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదువుకుని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, మిషన్ భగీరథ ఏఈ, విద్యుత్ శాఖ లైన్‌మన్, జీపీఓ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం- పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ

## – రామగుండం కమీషన్ రేట్ లో ప్రత్యేక డ్రగ్ కంట్రోల్ బృందాల ఏర్పాటు




పెద్దపల్లి ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యమని సీపీ అంబర్ కిశోర్ ఝూ అన్నారు..కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో సర్కిల్ వారీగా డ్రగ్ కంట్రోల్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కమిషనరేట్‌లో ఒక ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో రెండు యాంటీ నార్కోటిక్ బృందాలు పనిచేస్తుండగా, వాటికి అదనంగా సర్కిల్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల అక్రమ రవాణా మూలాలను గుర్తించడంతో పాటు, వాటి సరఫరా, వినియోగంపై మరింత కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచార సేకరణ, అనుమానాస్పద వ్యక్తులు,ప్రాంతాలపై నిఘా నిర్వహించడంతో పాటు,సమాచార దాతల వ్యవస్థ (ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్),ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రత్యేక దాడులు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా, రవాణా,నిల్వ, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు సమాజ అభివృద్ధికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

# ప్రీప్రైమరీ టీచర్లు, ఆయాల కోసం దరఖాస్తు చేసుకోండి

## – ఎంఈఓ వాసవి

కరీంనగర్ రూరల్, జూన్ 7( ప్రజాజ్యోతి ) కరీంనగర్ రూరల్ మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో పని చేయడానికి టీచర్లు, ఆయాల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కరీంనగర్ రూరల్ ఎంఈఓ వాసవి అన్నారు. ఆమె మాట్లాడు తూ..కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ ఎంపిపిఎస్, దుర్షెడ్ ఎంపి పిఎస్, నగునూర్ ఎంపి పి ఎస్, చర్లబూ త్కూర్ ఎంపి యుపిఎస్ లకు ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆయా పాఠశాలల్లో బోధకురాలుగా, ఆయాలుగా ఉద్యోగాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఐదవ తేది నుండి 8వ తేదీ వం-కు దరఖాస్తు చేసుకోవాలని, బోధకులకు గౌరవ వేతనం 8,000, ఆయాలకు 6,000, 18 సంవత్సరాల పై బడిన మహిళలుబోధకురాలుకైతే ఇంటర్మీడియట్ ఆయాలకు ఏడవ తరగతి ఎంఆర్సి లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 9వ తేదిన మండల స్థాయి కమిటీ పరిశీలన అనంతరం జిల్లా కార్యాలయంకు సమర్పిస్తామని, స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి కలిగిన, తగిన అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



# చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేసిన సర్పంచ్ రేవతి



ధర్మారం,జూన్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు రెండు జతల యూనిఫామ్ డ్రెస్సులను అందజేశారు. అనంతరం ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు మరియు గర్భిణీలు, బాలింతలకు బాలామృతం, గుడ్లను పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల కోసం పోషకాహారం ఎంతో అవసరమని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని సర్పంచ్ రేవతి తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించి విద్యతో పాటు పోషకాహారాన్ని అందించే అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎర్ర రాజు భాయ్, ఏఎన్ఎం జ్యోతి, కమిటీ సభ్యురాలు రాపెల్లి స్వాతి, ఆశా వర్కర్ సరోజన, ఆయా సరోజన, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వడ్లకొనుగోలుకేంద్రాలనుపరిశీలిం చినరూరల్కాంగ్రెస్అధ్యక్షుడు సోయినేని కరుణాకర్.



వేములవాడ,జూన్,6:ప్రజాజ్యోతి వేములవాడ రూరల్ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రూరల్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్ రూరల్ మండలంలో 13 సెంటర్లు ఉండగా చెక్క పెల్లి వెంకటాంపల్లి 2 సెంటర్లు పూర్తిగా అయిపోయినాయి అదేవిధంగా మరో ఎనిమిది సెంటర్లు రెండు రోజులలో పూర్తి కాబోతున్నాయి ఇందుకుగాను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు అహర్నిశలు కష్టపడుతూ రైస్ మిల్లు ఓనర్లను లారీ ఓనర్ లను హమాలీ కూలీలను ప్రతిరోజు వాకప్ చేస్తూ రైస్ మిల్లుల్లో పర్యటిస్తూ అధికారులను ఎప్పటికప్పుడు పుదమయిస్తూ రైతులు పండించిన ధాన్యానికి అమ్ముకోవడానికి ఇబ్బందులు పడవద్దని రైతుల పట్ల ప్రేమతో గత సంవత్సరం కన్నా ఈసారీ ముందే కొనుగోలు కేంద్రాలు పూర్తి అవడం చాలా సంతోషాన్ని రైతులు వ్యక్తం చేస్తూ ఎన్నో విధాలుగా కృషి చేస్తున్నారు రైతుల పక్షాన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అచ్చనపల్లి సర్పంచ్ శంకర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బండ శ్రీనివాస్ ఉప సర్పంచ్ వెలిశాల మల్లేశం మాజీ సర్పంచ్ దానే కొమురయ్య. వెంకటేష్. రాజ మల్లయ్య. రైతులు పాల్గొన్నారు

## ప్రజా పాలన -- ప్రగతి పాలన

### 99 రోజుల కార్యాచరణపై అవగాహన సమావేశం



**బోయినిపల్లి, జూన్ 6 (ప్రజా జ్యోతి** బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామం శనివారం రైతు వేదికలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి పాలన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా రైతులు సన్న రకాల వరి సాగు చేయాలని,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అధిక లాభాలు పొందాలని సూచించారు,అలాగే గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు సహకరించాలని కోరారు,కార్యక్రమానికి హాజరైన పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు,గ్రామాభివృద్ధి,విద్యా ప్రగతి,రైతుల సంక్షేమం,ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయశీల,హెచ్ఎం శ్రీనివాస్,ఎంఈవో శ్రవణ్ కుమార్, ఏవో ప్రణీత,ఏఈవో హరీష్, వివిధ శాఖల అధికారులు,గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### వడదెబ్బతో మహిళ మృతి.. పోతిరెడ్డిపల్లిలో విషాదం



**వీణవంక, జూన్ 6( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో వడ దెబ్బ కారణంగా ఓ మహిళ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి .గ్రామానికి చెందిన కొమురె వనజ (45), భర్త రాజయ్య, శనివారం వ్యవసాయ కూలి పనులు ముగించుకుని ఇంటికి చేరుకుంది. తీవ్ర ఎండల కారణంగా అస్వస్థతకు గురైన ఆమె ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయింది. గమ నించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా, మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు భర్త రాజయ్య తెలిపారు. ఇటీవల జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో వడదెబ్బ బారిన పడి వనజ మృతి చెందడం గ్రామస్థులను కలచివేసింది. ఆమె మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలి

- విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై విస్తృత అవగాహన కల్పించాలి
- పండుగ వాతావరణంలో పాఠశాలలను పునః ప్రారంభించాలి
- జన గణన తొలిదశ ప్రక్రియ పూర్తి చేయడంలో జిల్లా ముందంజ

అధికారులకు అభినందనలు

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వివిధ అంశాలపై సుదీర్ఘ సమీక్ష



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -05 ప్రజాజ్యోతి)** జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, సదుపాయాలపై క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో విద్యాశాఖ అధికారులు, సాంఘీక సంక్షేమ, మహాత్మ జ్యోతిబాఫూలే, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల కో ఆర్డినేటర్లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్స్, కస్తూర్బా గాంధీ పాఠశాలల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు శాతం పెంచడం, విద్యాసంస్థల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, పండగ వాతావరణంలో విద్యాసంస్థలను పునః ప్రారంభించడం, పాఠ్య పుస్తకాల పంపిణీ, భవిత కేంద్రాల సేవలు, ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధన, పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు, కామన్ డైట్ మెనూ అమలు, విద్యార్థుల నమోదు లేక మూతబడిన పాఠశాలల పునః ప్రారంభం, ఎస్సీ, బీసీ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో సౌకర్యాలు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం చేపడుతున్న ప్రత్యేక మౌలిక వసతులు కల్పనపై విద్యార్థులు, తల్లిదండ్రులకు విస్తృత అవగాహన, ప్రచారం క్షేత్రస్థాయిలో కల్పించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని, గ్రామ సభల్లో మండల విద్యాధికారులు పాల్గొని అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యం మేరకు విద్యార్థులు నమోదు అయ్యేలా చూడాలని, ఈ విధంగా మండల విద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల నమోదు లేకుండా గతంలో మూతపడిన పాఠశాలలను, ఆయా గ్రామాలను సందర్శించి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, పాఠశాలలను పునః ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు, సాంఘీక సంక్షేమ, మహాత్మ జ్యోతిబాఫూలే, మైనారిటీ, గిరిజన సంక్షేమ, ఆదర్శ, కస్తూర్బా గాంధీ పాఠశాలలను పండుగ వాతావరణం లో ఈనెల 12వ తేదీన పునః ప్రారంభించాలని, ప్రారంభానికి ముందే అన్ని మరమ్మతులు, విద్యాలయాల పరిసరాలు, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెట్రీ లు, స్టోర్ రూమ్ లు, తరగతి గదులు, టాయిలెట్స్, శుభ్రం చేయాలని ఆదేశించారు. పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

జిల్లాలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాల సేవలపై కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా వ్యాప్తంగా ఎంత మందికి భవిత కేంద్రాల ద్వారా సేవలు అందుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా భవిత కేంద్రాల సేవలు అవసరం ఉన్న వారిని ముందుగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఫిజియోథెరపీ సేవలు క్రమం తప్పకుండా అందిస్తున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతీ మండలంలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న 2 ప్రాథమిక పాఠశాలలను గుర్తించి, క్రమం తప్పకుండా సందర్శిస్తూ, ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు పెంచేలా మండల విద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో ర్యాంపులు, డిసేబుల్ ఫ్రెండ్లీ టాయిలెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో గత సంవత్సరం 13 పూర్వ ప్రాథమిక పాఠశాలలు ఉండగా, ఈ సంవత్సరం 48 పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరు కావడం జరిగిందని అన్నారు. వీటిని అన్ని సదుపాయాలతో సమర్థవంతంగా నిర్వహించాలని, 4 సంవత్సరాలు పైబడిన పిల్లలు ఇందులో చేరేలా చూడాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, విద్యార్థుల కమిటీలు కొనసాగించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, వేములవాడ లో ఉన్న సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల గురించి క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులు చదువు ఆపేయకుండా ఈ కళాశాలల్లో ఉన్న కోర్సులపై అవగాహన కల్పించి, నమోదు పెంచాలని సూచించారు. జిల్లాలోని బీసీ, ఎస్సీ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సంబంధిత వసతి గృహాల అధికారులు మాట్లాడి వసతి గృహాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. జనగణన--2027లో భాగంగా తొలి దశ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయడంలో రాష్ట్రంలో మన జిల్లా ముందంజలో నిలిచిందని, ఈ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందనలు తెలిపారుసమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మైనారిటీ అధికారి ఆయేషా తలత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'లో రెండో రోజు ప్రత్యేక వార్డుల సభ







కరీంనగర్ కార్పొరేషన్,జూన్ 6(ప్రజా జ్యోతి ):- ప్రజల సమస్యలు పరిష్కరించాలనే గొప్ప లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "ను ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. 99 రోజుల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో శనివారం రెండో రోజు బొమ్మకల్, హౌజింగ్ బోర్డు, కాపు వాడు, శాషాబ్ కాలనీ, లక్ష్మీ నగర్, కోతి రాంపూర్, అలుగునూర్, సదాశివ్ పల్లి, కట్ట రాంపూర్, టవర్ సర్కిల్, తిరుమల నగర్, హనుమాన్ నగర్, సిక్ వాడి, అల్కాపురి తదితర ప్రాంతాల పరిదిలో గల 5 నుండి 11 డివిజన్లు, 34 నుండి 41 డివిజన్లతో పాటు 56,57,58 డివిజన్లకు సంబంధించి కమాన్ ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్ లో " ప్రత్యేక వార్డుల సభ" జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంబంధిత డివిజన్ల కార్పొరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై సభలో చర్చించారు. ప్రజా పాలన 99 రోజుల కార్యచరణలో నగరపాలక సంస్థ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు, డివిజన్లలో ప్రజల ఎదుర్కుంటున్న సమస్యలు వాటి పరిష్కారం, చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నగరపాలక సంస్థ లో ప్రధాన విభాగాలైన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న పరిపాలన కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో భవన నిర్మాణ అనుమతుల మంజూరు, మస్టర్ ప్లాన్ అమలు, లే అవుట్ల పరిశీలన, అక్రమ నిర్మాణాల నియంత్రణ, రోడ్ల విస్తరణకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, ప్రజా సౌకర్యాల పరిరక్షణ, ఇంకుడు గుంతలు, 2027 జనాభా గణన తదితర అంశాలను ప్రజలకు వివరించారు. పారిశుధ్య విభాగంలో సీజనల్ వ్యాధులు, దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థ పదార్థాల నిర్వాహణా, చెత్తను 4 రకాల పద్దతుల్లో వేరు చేయడం, ప్లాస్టిక్ నివారణ, డీఆర్ సీసీ, కంపోస్టు ల నిర్వహణ, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల యొక్క భాగస్వామ్యం పై వివరించారు. వార్డుల సభలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో ప్రజా సమస్యల పరిష్కారం పై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, పాలకవర్గ సభ్యులు దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నగర పారిశుధ్యంను మేరుగు పరచడంలో మహిళలు సహాకరించాలన్నారు. ఉత్పత్తి అయ్యే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందించాలన్నారు. తడి చెత్తతో హోంకంపోస్టు చేయాలని సూచించారు. మీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో నగరపాలక సంస్థ ను చేర్చి 840 కోట్ల నిధులు కేటాయించి దన్నారు. ఇందులో నగరంలోని అన్ని డివిజన్లలో అంతర్గత డ్రైనేజీ, మురుగు నీటి కాలువలు, రోడ్ల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రధానంగా మా దృష్ఠికి తెచ్చిన దద్దనమ్మకుంట మురుగు నీటి వరద కాలువను కూడ యూసిఎఫ్ లో అభివృద్ధి చేసి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. డంపుయార్టు సమస్యను కూడ పరిష్కరిస్తామని తెలిపారు. నగరంలోని డ్రైనేజీ ల్లో పేరుకు పోయిన సిల్టును తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే డీ సిల్టింగ్ కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేశామని పనులు ప్రారంభం చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆర్జిలను పరిష్కరించేల చర్యలు తీస్కుంటామన్నారు. రెండో విడుత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గం కు 2 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని తెలిపారు. డివిజన్ వారిగా గుర్తించిన సమస్యలను పరిష్కరించేలా నగరపాలక సంస్థ చర్యలు తీస్కుంటుందని తెలిపారు. పెన్షన్ల కోసం ఇచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. 2027 జన గణన నగరంలో కొనసాగుతుందని.. ప్రతి ఒక్కరు జన గణన ప్రక్రియలో వివరాలను నమోదు చేస్కోవాలని పిలుపు నిచ్చారు. ఈ సంధర్బంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీస్కెల్లాల్సిన భాధ్యత అధికారుల పై ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించాలని కోరారు. కరీంనగర్ లో అభివృద్ధి శరవేగంగా సాగుతోందన్నారు. గతంలో స్మార్ట్ సిటీ నిధులతో నగరం సుంధరంగా మారిందన్నారు. అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో 840 కోట్లతో కరీంనగర్ ను మరింత అభివృద్ధి చేసి ప్రజల సమస్యలన్ని పరిష్కరిస్తామని తెలిపారు. రాబోయే సంవత్సరం లోగా డంపు యార్డుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. నగర అభివృద్ధి ని నిరంతర ప్రక్రియగా కొనసాగించేలా మా పాలకవర్గం చర్యలు తీస్కుంటుందని తెలిపారు. గతంలోనే చాలా సమస్యలకు పరిష్కారం లభించిందని... మిగిలిన సమస్యలను పరిష్కరించి అభివృద్ధి లో కరీంనగర్ ను ముందు వరసలో నిలబెడతామన్నారు. ప్రజా పాలన లో ప్రభుత్వం ప్రతి సమస్యను పరిష్కరించాలని కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెంధర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ప్రజల సమస్యలు పరిష్కరించి... సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ ను సుంధరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి సహాకారంతో అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో కరీంనగర్ ను 840 కోట్ల తో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు ప్రభుత్వాల సమాన వాటా నిధులతో నగరంలో వివిధ రకాల ప్రాజెక్టులతో అభివృద్ధి పనులు త్వరలోనే చేపడుతున్నామని తెలిపారు. 2 కోట్ల సుడా నిధులతో పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం చేశామని... ప్రజల కోసం నైట్ ఫుడ్ కోర్ట్ స్టాల్స్ నిర్మాణంకు శుంఖు స్థాపన చేశామని తెలిపారు. నగర ప్రజలు ముఖ్యంగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. నగరంలో మీ చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు. సుడా పరిదిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డివిజన్ల కార్పోరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వడదెబ్బతో చికిత్స పొందుతూ యువతి మృతి.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 6 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రా నికి చెందిన. నర్ర సుజాత 35 సంవ త్సరాల యువ తి. మే షన్ పనికి వెళ్ళింది. దీని తో తీవ్రవాడ దెబ్బ తగిలింది. కుటు ంబీకులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రోజున చేర్పించారు. ప్రాథమిక చికిత్స నిర్వహించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం పెద్ద పెల్లి ఆసుపత్రికి . తరలించాలని సూచించారు. పెద్దపల్లి ఆసుపత్రి కి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తు ండగా. పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలికి భర్త నర్ర సదానందం పోలీస్ స్టేషన్లో విచారణ కొరకు దరఖాస్తు చేశారు. స్పందించిన ఎస్సై వెంకటేష్ పోలీస్ సిబ్బందితో వచ్చి. మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలి కుటుంబానికి సానుభూతి వెలబుచ్చారు. కూలి పని చేసి కుటుంబాన్ని పోషించే ఈమె మృతి చెందడంతో. కుటుంబీకులు పెద్దదిక్కును కోల్పోయారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని. గ్రామస్తులు కోరుతున్నారు.

## టీఆర్ఎస్ జెండా పండుగకు సన్నాహాలు.



సుల్తానాబాద్, జూన్ 6: (ప్రజా జ్యోతి) తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ బస్టాప్ వద్ద నిర్మాణంలో ఉన్న టీఆర్ఎస్ జెండా గద్దె పనులను పరిశీలించారు. టీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు మే 20 నుంచి జూన్ 20 వరకు నిర్వహిస్తున్న జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా ఈ జెండా గద్దె నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సలేంద్ర కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ, జెండా పండుగను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాలు, గ్రామాల్లో జెండా గద్దెల నిర్మాణం చేపట్టి పార్టీ జెండాలను ఆవిష్కరించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి జెండా పండుగను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు జెండా గద్దె నిర్మాణ పనుల్లో చురుకుగా పాల్గొంటూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్యాల కరుణాకర్, కలువల రవీందర్, బొంకూరి సుభాష్, కలువల ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒరేం లక్ష్మి మృతికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాళి



**వీణవంక, జూన్ 6 (ప్రజాజ్యోతి )** వీణవంక మండల కేంద్రానికి చెందిన ఒరేం లక్ష్మి అనారోగ్య కారణాలతో గుండెపోటుకు గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుమారుడు కరుణాకర్‌తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే, ఒరేం లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసారపు సరోజన-రాజేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి మహేష్, మాజీ ఎంపీపీ రాయిశెట్టి లతా శ్రీనివాస్, వార్డు సభ్యులు నీలం శ్రీకాంత్, అనూష, అభిషేక్, దాసారపు కొమురయ్య, క్రాంతికుమార్, రాధాకృష్ణ, సమిళ్ల వేణు, భోగం పేతురు తదితరులు పాల్గొని మృతురాలికి నివాళు లర్పించారు.

# పల్లిమక్త లో మద్యపాన నిషేధం అమలు చేయాలని వినతిపత్రం.



**కొనరావుపేట, జూన్.6(ప్రజా జ్యోతి)** కొనరావు పేట మండలం పల్లిమక్త గ్రామంలో బెల్టు షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేసి మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ మహిళా సంఘాల సభ్యులంత కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మరియు పాలకవర్గానికి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో బెల్టు షాపుల కారణంగా కుటుంబాల్లో ఆర్థిక సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యువత కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ పోలీస్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మద్దుల గోపాల్ రెడ్డి,

**- తక్షణ సహాయం కింద 5000 రూపాయలు అందజేత,**



**ఎండపల్లి, జూన్ 06 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి కూడలి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చర్లపల్లి కి చెందిన పత్తిపాక మునిలత మృతి చెందిన విషయం విదితమే,కాగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు , మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి శనివారం రోజున వారి స్వగ్రామానికి వెళ్ళి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు, తక్షణ సహాయం కింద 5000 రూపాయలు అందించి అండగా నిలిచారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# శివాజీ జీవితం, యువతకు స్ఫూర్తి,

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్,**

**- కొత్తపేటలో ఘనంగా శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ**

**ఎండపల్లి, జూన్ 06, ప్రజా జ్యోతి** శివాజీ జీవితం, యువతకు స్ఫూర్తి,అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్, పేర్కొన్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో శనివారం రోజున చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. చత్రపతి శివాజీ విగ్రహాన్ని మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శివాజీ జీవితం, ఆయన చేసిన ధర్మపరమైన పోరాటాలు, ప్రజల స్వేచ్ఛ కోసం సాగించిన యుద్ధాలు స్ఫూర్తిదాయకం అని, ధర్మం న్యాయం స్వాభిమానంతో పాలన చేసిన శివాజీ జీవితం నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఇలాంటి మహానుభావుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు, ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,పిసిసి కార్యవర్గ సభ్యులు తాజా మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,అఖిల భారత యాదవ సంఘాల యువజన కార్యదర్శి ఎలుక రాజు యాదవ్, ప్రజా ప్రతినిధులు ,బిజెపి మండల అధ్యక్షుడు,రావు హనుమంత రావు చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు,గ్రామస్తులు, యువత పాల్గొన్నారు,

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కలెక్టర్ చిత్ర మిశ్రా



**మల్యాల,జూన్ 6, ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్థానాచారి కపిందర్ ,ఉప ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు చంద్ర శేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఏఎస్ఐ రమణారెడ్డి పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**మల్యాల,జూన్ 6, ప్రజా జ్యోతి :** కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ నెలలో పాఠశాలలకు సెలవులు ముగుస్తున్న తరుణంలో భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడానికి బారులు తీరుతున్నారు. భక్తులు శనివారం స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవాం ఝజామున కోనేరు లో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి వారిని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 20 వేల మంది భక్తులు విచ్చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈఓ ఎస్



అంజనారెడ్డి భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు. ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో అపచారం

**మల్యాల, జూన్ 6,ప్రజా జ్యోతి :** కొండగట్టు అంజన్న ఆలయంలో శనివారం అపచారం జరిగింది. ఆ ఆలయ నియమాలకు విరుద్ధంగా మాజీ మంత్రి గన్మెన్ వెపన్ తో ఆలయంలోకి రావడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి శనివారం కుటుంబ సమేతంగా కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి ఆలయానికి వచ్చారు. ఆయన వెంట వచ్చిన గన్మెన్ వెపన్ తో పూజ పూర్తి అయ్యేవరకు ఆలయంలోనే ఉన్న ఆలయ అధికారులు మాత్రం పట్టించుకోలేదు. ఇట్టి విషయాన్ని గమనించిన అంజన్న భక్తులు ఆలయ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆలయ అధికారులకు సూచించారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



మల్యాల,జూన్ 6,ప్రజా జ్యోతి: జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయస్వామి వారిని ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము ,ముఖ్య అర్చకులు జితేందర్ ,పవన్ లు వేదోక్త మంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి ఇంద్రకరణ్ రెడ్డి కి శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, కొండగట్టు ఆంజనేయస్వామి వారి క్షేత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులు, యువత అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్ ,చంద్ర శేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

# బడిబాటతో ప్రభుత్వ పాఠశాలల వైపు అడుగులు.. ఉపాధి పనుల వద్ద అవగాహన కార్యక్రమం



రాయికల్, జూన్ 06 (ప్రజా జ్యోతి) ఆలూరు గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా రాజనగర్ ఉపాధి పనుల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులను కలుసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, వారి ఉన్నత భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు బాటలు వేస్తాయని వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, అల్పాహారం, గుడ్డుతో కూడిన మధ్యాహ్న భోజనం, రెండు జతల యూనిఫాంలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవలు, గ్రామస్థుల పర్యవేక్షణ వంటి సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాథని లక్ష్మణ్, ఉపాధ్యాయులు రమేష్, నరహరి, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, రాజనగర్ కార్యదర్శి రాజకుమార్, ఎఫ్ఏ రాజేందర్, నర్సారెడ్డి, నల్లాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి అవశేషాలు కాల్చిన రైతులకు జరిమానా



కథలాపూర్, జూన్ 6(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం రాజారాం తండలో వరి అవశేషాలను (గడ్డి) కాల్చిన ఎనిమిది మంది రైతులకు వ్యవసాయ శాఖ అధికారి యోగిత జరిమానా విధించారు. మండల వ్యవసాయ అధికారి యోగిత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తనిఖీల్లో వరి అవశేషాలను కాల్చినట్లు గుర్తించిన ఎనిమిది మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున మొత్తం రూ. 40 వేల జరిమానా విధిస్తూ గ్రామ పంచాయతీ రశీదును గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్‌తో కలిసి అందజేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా యోగిత మాట్లాడుతూ రైతులు పంట అవశేషాలను కాల్చకుండా పొలంలోనే దున్ని సేంద్రియ ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వల్ల భూసారం తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. వరి గడ్డిని కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించడంతో పాటు భూసారం తగ్గిపోతుందని, పొగ కారణంగా వాయు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ పంట అవశేషాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే నిబంధనల ప్రకారం మరింత కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి యోగిత హెచ్చరించారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు -- రైతులకు పచ్చిమేత ప్రోత్సాహకాలు అందజేసిన కరీంనగర్ డెయిరీ



రాయికల్, జూన్ 06 (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా ఆలూరు పాల సేకరణ కేంద్రంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో విద్యార్థులు, పాల ఉత్పత్తిదారులైన రైతులకు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 33 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 800 చొప్పున స్కాలర్‌షిప్‌లను అందజేశారు. అలాగే పచ్చిమేత సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో ఏడుగురు రైతులకు ఒక్కొక్కరికి రూ. 18,000 చొప్పున నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ డెయిరీ జగిత్యాల మేనేజర్ లక్ష్మీపతి మాట్లాడుతూ, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం, వారి పిల్లల విద్యాభివృద్ధికి డెయిరీ ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తుందని తెలిపారు. పచ్చిమేత సాగు పెరగడం ద్వారా పాల ఉత్పత్తి వ్యయం తగ్గి రైతులకు లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భారతపు రాజేష్, ఆలూరు పాల సేకరణ కేంద్రం అధ్యక్షుడు మెక్కొండ రాంరెడ్డి, లక్కం మహేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, రైతులకు ప్రోత్సాహకాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## రాయికల్‌లో నాటుసారాయి అక్రమ రవాణాపై ఎక్సైజ్ దాడి

– మహిళ అరెస్ట్, ద్విచక్రవాహనం సీజ్



రాయికల్, జూన్ 06 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలో నాటుసారాయి అక్రమ రవాణాపై జగిత్యాల ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం రోజు మధ్యాహ్నం రాజ్‌నగర్ తండాకు చెందిన బాణావత్ సరిత ద్విచక్ర వాహనంపై నాటుసారాయిని రాజ్‌నగర్ తండా నుంచి రాయికల్‌కు తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు రాయికల్ వద్ద పట్టుకున్నారు. రిత వద్ద నుంచి 6 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకుని, రవాణాకు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. అనంతరం ఆమెపై కేసు నమోదు చేసి, రాయికల్ తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా రూ. 1 లక్షకు బైండ్ ఓవర్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ మాట్లాడుతూ, రాయికల్ మండలంలో గుడుంబా విక్రయాలు, అక్రమ రవాణా, తయారీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం, పట్టిక వంటి ముడి పదార్థాలను విక్రయించే వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఎస్సై స్వప్నతో పాటు సిబ్బంది మంజుల, మహేందర్, వెంకటేష్ బాబు, సాయిలు పాల్గొన్నారు.

## రామాజీపేట గంగమ్మ తల్లి జాతరలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు

రాయికల్, జూన్ 06 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. జాతర ఉత్సవాలు భక్తుల కోలాహలంతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి.

